పత్రికాప్రకటన                                                      కాకినాడ, ఏప్రిల్ 3, 2018.

జిల్లాలోని జొన్నాడ, మందపల్లి కొత్త ఇసుక రీచ్‌లలో కూడా ఇసుక త్రవ్వకాలు చేపట్టడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో జరిగిన జిల్లా సాండ్ కమిటీ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 28 ఇసుకరీచ్‌లు ఉన్నాయని, వాటిలో ప్రస్తుతం 17 ఓపెన్ రీచ్‌లు, రెండు డీసెల్టేషన్ సాండ్స్ మరియు ఒక పట్టా లాండ్‌లో ఈ ఇసుక రీచ్‌లు పని చేస్తున్నాయన్నారు. ఇప్పటికే వీటికి పర్యావరణ అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందని,.అందు వలన ఈ రీచ్‌లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆత్రేయపురం మండలం రాజవరం, వెలిచేరు, మరియు రావులపాలెం మండలం పొడగట్లపల్లి రీచ్‌లలో ర్యాంపులు నిర్మించవల్సి ఉందని మిగిలిన రీచ్‌లు వివిధ కారణాల వల్ల పని చేయలేదన్నారు. విశాఖపట్నం లోని రాష్ట్రీయ ఇస్పాత్ నిఘంకు అవసరమైన ఇసుక వివరాలను వారి నుండి సేకరించి వంతుల వారీగా ఇసుకను పంపిణీ చేయాలని కలక్టర్ సూచించారు. అదే విధంగా జిల్లా లోని చొల్లంగి ఛానల్ ఆధునీకరణ పనులకు కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి ఇసుక రీచ్ నుండి పంపిణీ చేయాలని కలక్టర్ ఆదేశిస్తూ, ఈ మేరకు నీటి పారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు వచ్చే 15 రోజులు ఇసుక అవసరతను తెలియజేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక సరఫరా పై సాండ్ ట్రాన్సిట్ పాయింట్లు పంపిణీ పై సంబంధిత సబ్ కలక్టర్లు, ఆర్‌డిఓలు సమన్వయం చేయాలన్నారు. పెద్దాపురంలో జి ప్లస్ 3 పద్ధతిలో నిర్మిస్తున్న గృహాల కోసం ఇసుక పంపిణీ సమీప ఇసుక రీచ్‌ల నుండి పంపిణీ చేయాలని పెద్దాపురం ఆర్‌డిఓను కలక్టరు ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్‌పి విశాల్‌గున్నీ, జాయింట్ కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, గనుల శాఖ ఏడి కెఎల్‌వి ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం, రామచంద్రదపురం, అమలాపురం ఆర్‌డిఓలు ఎల్.రఘుబాబు, వి.విశ్వేశ్వరరావు, ఎన్.రాజశేఖర్, బివి రమణ, ఇన్‌చార్జి డిటిసి పి.సిరి ఆనంద్, గ్రౌండ్ వాటర్ డిడి విజయకుమార్, డిఎస్‌పిలు ఎ.శ్రీనివాసరావు, ఎస్.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.